# ఆదిలాబాద్-మంచిర్యాల

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం 26 జులై 2024 , పేజీలు 10






## జీవరాశి మనుగడకు చెట్లే ప్రాణాధారం

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్ ప్రతినిధి 25 జూలై సూర్య మేజర్ న్యూస్

జీవరాశి మనుగడకు చెట్లే ప్రాణాధారమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా తిర్యాణి మండలం ఖైరిగూడలో ఓపెన్ కాస్ట్ సింగరేణి,అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమానికి జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్,జిల్లా ఎస్.పి.,ఏరియా జనరల్ మేనేజర్ లతో కలిసి హాజరై మొక్కలు నాటారు.జీవరాశి మనుగడకు చెట్లే ప్రాణాధారమని, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. తమ వంతు మొక్కలు నాటి సంరక్షించాలని, భావితరాలకు మంచి వాతావరణం అందించడం బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 53 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, అన్ని శాఖల సమన్వయంతో సకాలంలో లక్ష్యాన్ని పూర్తి చేయాలని అన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణంలో తేమ ఉన్నందున మొక్కలు నాటేందుకు ఇది సరైన సమయమని, ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

మంచిర్యాల ప్రతినిధి,జులై 25, సూర్య మేజర్ న్యూస్ :

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ మండలంలోని ఆర్.కె. -5 గని ఆవరణలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 75వ వనమహోత్సవం-2024 కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.మొక్కలు నాటే లక్ష్యానికి అనుగుణంగా నర్సరీలలో మొక్కలు సిద్ధం చేయడం జరుగుతుందని, శాఖల వారిగా లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, సకాలంలో లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.జి.ఎం. (పర్సనల్) పి.అరవిందరావు, ఇన్చార్జ్ ఏరియా ఇంజనీర్ యాదయ్య, గని మేనేజర్ అబ్దుల్ ఖాదర్, సంబంధిత అధికారులు, కార్మిక యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణ ప్రాజెక్ట్ గేటు ఎత్తివేత

సారంగాపూర్ జూలై 25 సూర్య మేజర్ న్యూస్



సారంగాపూర్ మండలంలోని స్వర్ణ జలాశయంలోకి ఎగువ మహారాష్ట్ర, జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 1,183 అడుగులకు కాగా ప్రస్తుతం 1,180.1అడుగులకుచేరింది.ఎగువ నుంచి ఇన్ ఫ్లో 2,700క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరడంతో అధికారులు గురువారం మధ్యాహ్నం ఒక్క గేటు ద్వారా 1,810 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.

## దంచి కొడుతున్న వర్షాలు

## అతలాకుతలం అవుతున్న కోకస్ మన్నూర్ కాలనీ వాసులు

◈ గత ఆరు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు ◈ గుంతల మాయమైన రోడ్లు ◈ ఇబ్బంది పడుతున్న కోకస్మన్నూర్ కాలనీల ప్రజలు ◈డ్రైనేజీలు లేక సిమెంట్ రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు ◈ పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు ◈ ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి



2 లో



## యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వెయ్యాలి

❖ గంజాయి డ్రగ్స్ ను నిర్మూలిద్దాం ❖ సమాజాన్ని కాపాడుకుందాం ❖ మాదక ద్రవ్యాలను అరికడదాం సమాజాన్ని కాపాడుదాం ❖ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ విడుదల

ఆసిఫాబాద్ ప్రతినిధి 25 జూలై సూర్య మేజర్ న్యూస్

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అరికడదాం, సమాజాన్ని కాపాడుదాం యువతలో చైతన్యాన్ని పెంచడానికి డివైఎఫ్ఐ కంకణం కట్టుకొని అవగాహన సదస్సులు నిర్వహిస్తుంది, అందులో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మాదకద్రవ్యాల పోస్టర్ విడుదల చేయడం జరిగింది. మిగితా 6లో



సూర్య

శుక్రవారం 26 జులై 2024

## ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

**సిరికొండ జులై 25 సూర్య మేజర్ న్యూస్**

దాదాపు 5 సంవత్సరాలుగా సిరికొండ విద్యార్థులకు విద్యాభ్యాసం చేసి సాధారణ బదిలీలల్లో వేరే పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులు కాంతయ్య.భాస్కర్.శ్రీనివాస్.లక్ష్మి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు



సిరికొండ మాజీ సర్పంచ్ పెంటన్న ఉప సర్పంచ్ చిన్న రాజన్న,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లేష్. ఎంపీటీసీ ఫర్వీన్ లతీఫ్. గోర్ల రాజన్న. రాజు మల్లేష్ సామాజిక కార్యకర్త గుగ్గిల్ల స్వామి ఉపాధ్యాయులకు ఘనంగా శాలువలతో సన్మానం చేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పెంటన్న మాట్లాడుతూ సిరికొండలో దాదాపు ఐదు సంవత్సరాలుగా సిరికొండ విద్యార్థులకు పాఠాలు చెప్పడం వారితో కలిసి మెలిసి ఉండడం వల్లనే సిరికొండకు ఇప్పటివరకు విద్యార్థులు చదువులో ముందున్నారని ఎక్కడికెళ్లినా ఉపాధ్యాయులను విద్యార్థులు మరవ వద్దని అన్నారు.కలిసిన ప్రతి చోట ఉపాధ్యాయులకు నమస్కారం చేయాలని చూపించారు గురువులు లేనిదే చదువు రాదు కావున గురువులను గౌరవించే బాధ్యత ప్రతి విద్యార్థి పై ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సునీల్,ఉపాధ్యాయులు వేణు గోపాల్,సత్యనారాయణ,అనిల్,సిరికొండ గ్రామస్తులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో

## విద్య రంగానికి మొండి చెయ్యి

### - వెంటనే రాష్ట్ర బడ్జెట్ సవరించి 30% నిధులు కేటాయించాలి - ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీపక్ కుమార్ డిమాండ్

**బెల్లంపల్లి, జులై 25, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన 2,91,159 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేవలం 21,292 కోట్లు (7.31%) మాత్రమే కేటాయించడాని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏబీవీపీ (అఖిల భారత విద్యార్థి పరిషత్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీపక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని ఇప్పటికే ఫీజు రియంబర్స్మెంట్ లేక మరియు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్న విషయం అందరికీ తెలిసిందే ఈ పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో కేవలం 7.31% విద్యారంగానికి కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాలకు కేటాయించిన 500 కోట్లు ఎలా సరిపెడతారు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నిరుద్యోగులకు మరియు విద్యార్థులకు అధికారంలోకి రాకముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే గత పాలకులను ఏ గతి పట్టిందో మీకు అదే గతి పడుతుందని హెచ్చరిస్తున్నాం. ఇకనైనా విద్యారంగంపై మీ వైఖరి మార్చుకొని ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే ఎక్కడికి అక్కడ మంత్రులని గాని ఎమ్మెల్యే లను గాని లేదా ముఖ్యమంత్రిని అడ్డుకోవడానికి కూడా వెనకాడమని హెచ్చరిస్తున్నాం. తక్షణమే రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏబీవీపీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.



## దంచి కొడుతున్న వర్షాలు

### అతలాకుతలం అవుతున్న కోకస్ మన్నూర్ కాలనీ వాసులు



**ఇచ్చోడ జులై 25 సూర్య మేజర్ న్యూస్**

గత ఆరు రోజులుగా ఎడతెరిపి లేకుండా దంచి కొడుతున్న వర్షాలకు ప్రాంతాల్లో రోడ్ల పైన వర్షపు నీరు,కలుషితమైన మురికి నీరు ప్రవహిస్తున్నాయి. రోడ్ల పైన అక్కడక్కడ గుంతలు ఏర్పడడంతో పాదాచారులు, ద్విచక్ర వాహనదారులకు నానా ఇబ్బందులు ఎదురవుతున్న. ప్రజా ప్రతినిధులు, అధికారులు చూచి చూడనట్లుగా వ్యవహరించడంతో పాటు పట్టించుకోవడంలేదని కాలనీలా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలలో డ్రైనేజ్ లేక పోవడంతో భారీగా కలుషితమైన వర్షపు నీళ్ళు ప్రవహిస్తూ రోడ్డు పై నే నిలువవుండం కాలనీ వాసుల పిల్లలు తరచుగా అనారోగ్య సమస్యలు ఎదురుకుంటున్నారు. రోడ్ల మీదనే వర్షపు మురికి నీళ్లు ప్రవహిస్తున్నాయి.కొన్ని కాలనీలలో ఇండ్లలోకి కలుషితమైన మురికి నీళ్లు వస్తున్నాయి. కోకస్ మన్నూర్ కాలనీ ప్రజలు నానారకాల ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఇరువైపులా సైడ్ డ్రైనేజీలను జే సి బి తో కాలువలుగా తీయాలని, శీతకాలంలో కాలనీ వాసులకు డ్రైనేజీ,సిమెంట్ రోడ్డులు కావాలి అని కాలనీవాసులు కోరుచున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఎదురవుతుంది.ఇట్టి సమస్యలను ప్రతిసారి తెలియజేసినప్పటికీ సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు ఎందుకని ప్రశ్నిస్తున్నారు .ఇప్పటికైనా వెంటనే డ్రైనేజీలు నిర్మించాలని రోడ్డు ఉన్నటువంటి గుంతలను పూడిచివేయాలని కాలనీల ప్రజలు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు.

## డిగ్రీలో చేరడానికి ప్రత్యేక అవకాశం

**కాగజ్‌నగర్ టౌన్,జులై25,సూర్య మేజర్ న్యూస్**

ఇంటర్ ఉత్తీర్ణులై ఇప్పటి వరకు డిగ్రీలో చేరని విద్యార్థులకు ప్రభుత్వం మరోసారి ప్రత్యేక అవకాశం కల్పించినట్లు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.లక్ష్మీనరసింహం తెలిపారు.ఈ నెల 25 నుండి ఆగస్ట్ 2 వరకు వరకు విద్యార్థులు దోస్త్‌లో నమోదు చేసుకొని డిగ్రీలో ప్రవేశాలు పొందవచ్చన్నారు.కాబట్టి ఇంటర్ ఉత్తీర్ణులై ఇప్పటి వరకు డిగ్రీలో చేరని విద్యార్థులు,ఇప్పటి వరకు ఏ కళాశాలలో సీటు లభించని విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఇతర వివరాలకు విద్యార్థులు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్ లైన్ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.వివరాలకు 7013607011,9440194179 నెంబర్లను సంప్రదించగలరు అని గురువారం ఒక ప్రకటనలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## 75% సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలు

**బెజ్జూర్,జులై 25,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో పశుగ్రాస విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు ఇన్చార్జి పశు వైద్యాధికారి రాకేష్ తెలిపారు.రైతులు ఆధార్



కార్డు,సెల్ నెంబరుతో పశు వైద్యశాలలో సంప్రదించి వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అందుబాటులో 3 క్వింటాళ్ల విత్తనాలు ఉన్నాయని ఒక్కో ప్యాకెట్ 5 కేజీలు ఉంటుందని ఇది 75% సబ్సిడీతో ఉన్నాయని వారు తెలిపారు.

## ఋణమాఫీ విషయంలో రైతుల్లో గందరగోళం

### -అవగాహన కల్పించిన బ్యాంక్ మేనేజర్లు

**తిర్యాని,జులై25,సూర్య మేజర్ న్యూస్:**

రైతు రుణమాఫీలో ఏర్పడిన గందరగోళానికి గురవుతుండగా ఈ



నేపథ్యంలో బ్యాంకు మేనేజర్లు రైతులకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి 2018 డిసెంబరు నుండి 2023 డిసెంబర్ 9వ, తేదీ వరకు ఉన్న రైతుల



రుణమాఫీని మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రైతుల ఖాతాలో డబ్బులను జమ చేసింది. అయితే రైతులు పూర్తిగా రుణమాఫీ అయిందని బ్యాంకుల వద్ద బారులు తీరుతున్నారు.కొంతమంది రైతులు తమకు రుణ మాఫీ అయింది, తిరిగి రుణం ఇవ్వాలంటూ బ్యాంకు సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్నారు. దీంతో బ్యాంక్ మేనేజర్లు రుణమాఫీ పై రైతులకు అవగాహన కల్పిస్తూ డిసెంబర్ 9 వరకే తీసుకున్న రుణాలకు రుణమాఫీ జరిగిందని, ఆ తేదీ నుండి గడిచిన ఏడు నెలల కాలానికి రైతులే వడ్డీ చెల్లించి తిరిగి రుణం పొందాలని తిర్యానీ దక్కన్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ తోట శ్రీనివాస్ సూచించారు. వడ్డీ చెల్లించని యెడల రైతు రుణాన్ని నూతన రుణంలోకి మార్చి తిరిగి రైతులకు రుణమాఫీ డబ్బులను అందిస్తామని తెలిపారు.తిర్యాని మండలంలో ఇప్పటివరకు 10,14మందికి రుణమాఫీ జరిగిందని వ్యవసాయ అధికారులు తెలిపారు.ఇప్పటివరకు మండలంలో 5కోట్ల 96 లక్షల 21,739 రూపాయలు రుణమాఫీ రైతుల ఖాతాలో జమ కాగా అందులో తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో817మందికి, అదిలాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో 197 మంది రైతులకు రుణమాఫీ జరిగింది.

### విస్తారంగా వర్షాలు పడుతున్న దృష్ట్యా

## వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**గుడిహత్నూర్: జులై 25 మేజర్ సూర్య న్యూస్**

ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల సీజన్ వ్యాధులు ప్రబలవుతున్నాయని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య అధికారి నరేందర్ రాథోడ్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బందికి అందుబాటులో ఉండాలి సిబ్బంది విధులో బాధ్యతాయుతంగా నిర్వహించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పని హెచ్చరించారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు ఆయన వెంట జిల్లా మలేరియా వైద్యఅధికారి శ్రీధర్ మండల వైద్య అధికారి శ్యాంసుందర్, ఫార్మాసిటీ శివాజీ తదితరులు ఉన్నారు.



# సామాన్యులకు భారాలు - సంపన్నులకు వరాలు

**- సబ్సిడీలకు కోత - కార్పొరేట్లకు నజరానా - అభివృద్ధికి కీలకమైన ఆర్థిక కార్యకలాపాల విస్తరణ ఏది? - వి.కృష్ణమోహన్ జాతీయ చైర్మన్, కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్, ఆర్గనైజేషన్ కాన్ఫెడరేషన్ (సిసిజిజిఓఓ) కార్యదర్శి,ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా)**

**బెల్లంపల్లి, జూలై 25, సూర్య మేజర్ న్యూస్:**

కనీవినీ ఎరుగని స్థాయికి చేరుకున్న నిరుద్యోగం, అధిక ఆహార ద్రవ్యోల్బణం రేటు, అసాధారణమైన రీతిలో పెరుగుతున్న అసమానతలు, మందగించిన ప్రయివేట్ పెట్టుబడులు వంటి ఆర్థిక వాస్తవికతల నేపథ్యంలో కేంద్ర బడ్జెట్ ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడంపై ప్రధానంగా దృష్టి పెట్టాల్సిఉందని, అందుకు భిన్నంగా ప్రస్తుత బడ్జెట్లో చేసిన ప్రతిపాదనలు వాటిని కుదించేలా, తిరోగమన ధోరణిలో వున్నాయని ఉద్యోగుల,ఆఫీసర్ల, పెన్షనర్ల జాతీయ నేత వి. కృష్ణ మోహన్ పేర్కొన్నారు. ప్రజలపై మరింత భారాలు మోపేలానే ఈ ప్రతిపాదనలు వున్నాయని, పెట్టుబడులు ఉపాధి కల్పన స్థాయిలను దిగజార్చేలా వున్నాయని తెలిపారు. ప్రభుత్వ రెవిన్యూ ఆదాయాలు 14.5 శాతం మేరకు పెరగగా, వ్యయం మాత్రం కేవలం 5.94 శాతమే పెరిగినట్లు బడ్జెట్ గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఈ రెవిన్యూలను ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఉపయోగించడానికి బదులుగా, జిడిపిలో ఆర్థిక లోటును 5.8 శాతం నుంచి 4.9 శాతానికి తగ్గించడం ద్వారా అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడిదారులను బుజ్జగించడానికి ఉపయోగించారని వాపోయారు. బడ్జెట్లో అంచనా వేసిన జిడిపి గణాంకాలు సమాచారాన్ని తప్పుగా చూపించడం (డేటా ఫడ్జింగ్) లో మరో ప్రక్రియ అని తెలిపారు. నామమాత్రపు జీడీపీ వృద్ధి 10.5 శాతమని అంచనా వేశారు, కానీ కీలకమైన ద్రవ్యోల్బణ రేటు 3 శాతాన్ని మినహాయించడం ద్వారా వాస్తవిక జీడీపీ 6.5 నుండి 7 శాతం మేరకు వృద్ధి చెందుతుందని అంచనా వేశారు. కీలక ద్రవ్యోల్బణ రేటులో కూడా అధిక ఆహార ద్రవ్యోల్బణం 9.4 శాతాన్ని మినహాయించారు. ఆ రకంగా వాస్తవిక జిడిపి వృద్ధిని ఎక్కువ చేసి చూపించారని విమర్శించారు.



**ప్రభుత్వ వ్యయాన్ని మరింతగా కుదించారు**

సబ్సిడీల్లో గణనీయంగా కోత విధించారు.ఎరువుల సబ్సిడీని రూ.24,894 కోట్ల మేరకు కోత విధించారు.ఆహార సబ్సిడీని రూ.7,082 కోట్ల మేరకు కోత పెట్టారు.విద్య,ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి రంగాలపై వ్యయాలను జిడిపిలో శాతంగా గనక చూసినట్లైతే పెద్దగా మార్పేమీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) ను మరింతగా నిర్లక్ష్యం చేస్తూనే వచ్చారు. బడ్జెట్ కేటాయింపులు రూ.86 వేల కోట్లు వున్నా ఇవి 2023 ఆర్థిక సంవత్సరంలో ఖర్చు పెట్టిందానికన్నా తక్కువే. ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు మాసాల్లో ఇప్పటికే రూ.41,500 కోట్లు ఖర్చు పెట్టగా, మిగిలిన 8 మాసాల కాలంలో కేవలం రూ.44,500 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడానికి వున్నాయి. గ్రామీణ భారతంలో తీవ్రంగా నెలకొన్న నిరుద్యోగ సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి ఇవి ఎంత మాత్రమూ సరిపోవనేది స్పష్టమవుతోందని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామనే పేరుతో, బడ్జెట్ అనేక జిమ్మిక్కులకు పాల్పడింది. ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్‌గా తీసుకువచ్చిన కొత్త పథకం కింద సాధికార రంగంలో కొత్తగా చేరి రూ.లక్ష కన్నా తక్కువ సంపాదిస్తున్న వారికి ఒక నెల వేతనాన్ని ఇస్తామని ప్రకటించింది. అర్హులైన వర్కర్లు గరిష్టంగా రూ.5 వేలను మూడు నెలవారీ వాయిదాల్లో పొందుతారని, అయితే, దీనివల్ల యజమానులు ఎక్కువగా లబ్ది పొందుతారని వివరించారు. రెండేళ్లలో సృష్టించిన ప్రతి అదనపు ఉద్యోగానికి రూ.లక్ష వరకు నెల జీతం వున్న ప్రతి ఒక్క కొత్త ఉద్యోగి వల్ల రూ.72 వేలు చొప్పున, 24 నెలవారీ వాయిదాల్లో యజమానులు లబ్ది పొందుతారు. ఇటువంటి జిమ్మిక్కుల వల్ల ఉపాధి కల్పన జరగబోదు. గత సంవత్సరాల్లో కార్పొరేట్ రంగం సంపాదించిన భారీ లాభాలు భారీ యంత్రాలు, ఉత్పత్తి రంగాల్లో పెట్టుబడుల రూపంలో కనిపించడం లేదు. ఆర్థిక వ్యవస్థలో నిలకడగా డిమాండ్ లేకపోవడమే ఇందుకు కారణంగా వుంది. దీనివల్ల ప్రజల్లో కొనుగోలు శక్తి బాగా క్షీణించిందని పేర్కొన్నారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించే పథకాలను బడ్జెట్లో బాగా ప్రముఖంగా ప్రస్తావించినప్పటికీ వీటివల్ల కూడా తీవ్రంగా వున్న నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదు. 2016-2022 ల్లో కేవలం 18 శాతం మంది యువత మాత్రమే నైపుణ్యాల అభివృద్ధి పథకాల ద్వారా శిక్షణ పొంది ఉద్యోగాలు సంపాదించుకున్నారు. మరోసారి ఇక్కడ సుస్పష్టం చేయాల్సిన అంశమేమంటే ఆర్థిక కార్యకలాపాలు విస్తరించకపోతే వృద్ధి చెందలేం. 'సహకార సమాఖ్యవాదం' గురించి చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ఇబ్బందులు పడుతున్నాయి. రాష్ట్రాలకు ఆర్థిక సంఘం మంజూరు చేసే నిధులు (పన్నుల ద్వారా వచ్చేది కాకుండా) 2022-23లో రూ.1,72,760 కోట్లు వుండగా, 2023-24 కి వచ్చేసరికి రూ.1,40,429 కోట్లకు పడిపోయాయి. ఈ బడ్జెట్ ఈసారి ఇంకా కుదించబడి, 1,32,378 కోట్లకు చేరుకుంది. మొత్తమ్మీద చూసినట్లైతే, ఈ బడ్జెట్ సంపన్నులను మరింత సంపన్నులుగా చేయడానికి, పేదలను మరింత దుర్భర దారిద్ర్యంలోకి నెట్టడానికి ఉద్దేశించబడింది. దేశంలోని సూపర్ సంపన్నులపై సంపద పన్ను లేదా వారసత్వపు పన్ను విధింపు ప్రతిపాదనను పరిశీలించేందుకు కూడా తిరస్కరించింది. ప్రజలపై పడే పరోక్ష పన్ను భారానికి ఉపశమనం కూడా ఈ బడ్జెట్‌లో లేదు.దేశ ప్రజలు, ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనందున ఈ బడ్జెట్ ప్రతిపాదనలను మార్చి ప్రజా అనుకూల విధానాలను అమలు చేయాలని వి.కృష్ణ మోహన్ ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేశారు అని గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు.

**అనుమతులు లేకుండా నడుపుతున్న స్కూల్ పై**

## చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

**శ్రీరాంపూర్, జులై 25, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా డాన్స్ స్కూల్ పేరుతో అడ్మిషన్లు చేసి పాఠశాలను నడుపుతున్న యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి అని పిడిఎస్‌యూ,ఎస్ ఫ్ ఐ - ఏఐఎస్‌బి వామపక్ష విద్యార్థి సంఘాలు



గురువారం సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాలు మాట్లాడుతూ,డాన్స్ స్కూల్ యాజమాన్యానికి అనుమతులు, షిఫ్టింగ్ పర్మిషన్ తీసుకొచ్చుకొని పాఠశాల నిర్వహించాలని, విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది అని అన్నారు.కానీ వాటిని ఏమాత్రం డాన్స్ స్కూల్ యాజమాన్యం లెక్కచేయకుండా నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నడిపిస్తున్న క్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలని విజిట్ చేయడం జరిగింది.పాఠశాల నడిపిస్తే జిల్లా విద్యాశాఖ అధికారులకు ఎంఈఓ కి చెప్పాలని,వారు ఇచ్చిన ఆదేశాల మేరకు పాఠశాల యజమాన్యం పాఠశాలకు సంబంధంలేని వ్యక్తులని మా విద్యార్థి సంఘాల పై భౌతిక దాడులు చేయడానికి ప్రయత్నం చేశారు అని అన్నారు. డాన్స్ స్కూల్ యజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేసి స్కూలుకు సంబంధం లేని వ్యక్తులను తీసుకొచ్చి మాపై భౌతిక దాడులకు ప్రయత్నం చేసే వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్,ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్,నస్పూర్ మండల ఉపఅధ్యక్షులు మండలం అరవింద్ రెడ్డి, ఎఐఎస్బీ సన్నీ గౌడ్, కూతుబ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సి గురుకులల్లో**

## ఇంటర్ స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్

**బోథ్,జులై25,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలోని ఎస్.సి.గురుకులంలో ఇంటర్ జూనియర్,ఒకేషనల్ కళాశాలల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 26,27 తేదీల్లో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు బోథ్ గురుకుల వైస్ ప్రిన్సిపాల్ రవి కుమార్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.సంబంధిత రీజియన్ పరిధిలోని బాలికలకు 26 నాడు లక్షెట్ పెట్ లో 27 నాడుబాలురులకుబెల్లంపల్లిసి.ఓ.యి.లో స్పాట్ నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు అడ్మిషన్లు ప్రారంభం కావునా స్పాట్ కు హాజరు అయ్యే విద్యార్థిని,విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లతో సకాలంలో హాజర్ కావాలి అని తెలిపారు.

**విద్యారంపై**

# రాష్ట్ర బడ్జెట్లో చిన్న చూపు సిగ్గుచేటు

**- వెంటనే రాష్ట్ర బడ్జెట్ సవరించి 30% నిధులు కేటాయించాలి- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లి సాగర్ యాదవ్ డిమాండ్**



**బెల్లంపల్లి, జూలై 25, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన రాష్ట్ర 2,91,191 కోట్ల బడ్జెట్ లో విద్య రంగానికి కేవలం 7.31 శాతం (21,292 కోట్లు) నిధులు కేటాయించడం సిగ్గుచేటు అని ఏఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు అల్లి సాగర్ యాదవ్ అన్నారు. వెంటనే రాష్ట్ర బడ్జెట్ సవరించి 30 శాతం నిధులు విద్యా రంగానికి కేటాయించాలని ఏఐఎస్ఏ (అఖిలభారత విద్యార్థి సంఘం) తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని మాట్లాడారు.

# సమస్యల సాధనలో పిఆర్టియు ముందుంటుంది

**- పి ఆర్ టి యు అధ్యక్షులు కట్ట రాజమౌళి**

**జన్నారం, జూలై 25 ,సూర్య మేజర్ న్యూస్ :**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టియు సంఘం ముందు ఉంటుందని పిఆర్టియు మండల అధ్యక్షులు కట్ట రాజమౌళి అన్నారు. రాష్ట్ర జిల్లా ఆదేశాల మేరకు గురువారం మండలంలో కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్టియు టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని



ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల సాధనలో కాకుండా పాఠశాలలో మౌలిక వసతులు సమకూర్చే విధంగా ప్రతి పాఠశాలకు స్కావెంజర్ పోస్టు మంజూరు చేసే విధంగా రాష్ట్ర నాయకత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నగురు సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు పిట్ల రాజారావు, జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్, గుండ రాజన్న, రాజేందర్, బొడ్డు కిషన్, చంద్రశేఖర్, జాడి మురళి తదితరులు ఉన్నారు.

సూర్య
శుక్రవారం 26 జులై 2024

## అక్రమ కలప పట్టివేత




**జన్నారం, జూలై 25,సూర్య మేజర్ న్యూస్, :**
జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన కులవకాయల మల్లేష్ ఇంటి ఆవరణలో బుధవారం సాయంత్రం అక్రమంగా నిల్వ ఉన్న కలపను తమ సిబ్బంది దాడి చేసి పట్టుకోవడం జరిగిందని జన్నారం ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మారావు గురువారం తెలిపారు. పట్టుబడిన రెండు టేకు దిమ్మలు, నాలుగు చెక్కల విలువ 8500 రూపాయలు ఉంటుందని ఆ కలపను రేంజ్ కు తరలించినట్లు తెలిపారు. ఫైవ్ మినిట్స్ పట్టుకున్న వారిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పూదరి మమత, సెక్షన్ ఆఫీసర్ కిరణ్ మై, జ్యోతి, స్రవంతులు ఉన్నట్లు ఎఫ్ఆర్ఓ సుష్మారావు తెలిపారు.

## ముగిసిన కొడి పీరీల ఉత్సవం



**బజార్ హత్నూర్,జూలై 25,సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని గిర్నూర్ గ్రామంలో గత నాలుగు రోజులుగా కొడి పీరీల సంబరాలు జరుపుకోగ గురువారం ఆఖరి రోజు ఉదయం అన్నదానం నిర్వహించారు మండలంలో కొడి పీరీలు ఒక గిర్నూర్ గ్రామంలోనే నిర్వహిస్తారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వచ్చి వారివారి మొక్కులు సమర్పిస్తారు అనంతరం మధ్యాన్నం ఒంటి గంట సమయంలో పీరీలను ఎత్తుకొని సంబరాలు జరుపుకున్నారు. మా పాడి పంటలు బాగా పండాలని రైతులు కోరుతున్నారు.పిల్లాపాపలతో ఊరంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.అనంతరం ముగింపు కార్యక్రమం సాయంత్రం ఏడు గంటలకు నిర్వహించారు.

# తెలంగాణకు కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం ఉంది

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు**



**బెల్లంపల్లి, జూలై 25, సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని అందుకు నిదర్శనం తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు 8 లక్షల కోట్లకు పైగా వివిధ పథకాలకు నిధులు మంజూరు చేసిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం వివక్ష చూపుతుందని అనడం సరైనది కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా వివిధ పథకాలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 32,414 కోట్లు,వ్యవసాయరంగ ఆధునీకరణ మరియు అభివృద్ధి కోసం1,345 కోట్లు,పన్నుల్లో వాటా కింద 1,96,420 కోట్లు,సమగ్ర శిక్ష అభియాన్ కింద 8,114 కోట్లు, మహిళలు గర్భిణీలు చిన్నారుల కోసం అంగన్వాడి సౌకర్యాల పెంపు కోసం 9,172 కోట్లు, గిరిజన విశ్వవిద్యాలయం కోసం 980 కోట్లు, కంపా పథకానికి 4,018 కోట్లు, పెన్షన్ల కోసం 2078 కోట్లు, 14వ ఆర్థిక సంఘం నిధుల కింద 8769 కోట్లు,15వ ఆర్థిక సంఘం నిధుల కింద 10,882 కోట్లు, ప్రధానమంత్రి ఆవాస యోజన కింద 9597 కోట్లు, స్మార్ట్ సిటీ యోజన కింద 500 కోట్లు,అమృత్ పథకానికి 3856 కోట్లు, రామగుండం ఎన్టిపిసి కోసం 10,997 కోట్లు,విద్యుత్ రంగ బలోపేతం కోసం 786 కోట్లు, సాగునీటి ప్రాజెక్ట్ ల నిర్మాణం కోసం 2438 కోట్లు, జాతీయ రహదారుల ఏర్పాటు విస్తరణ కోసం 1,58,000 కోట్లు, రైల్వే అభివృద్ధి కార్యక్రమాల కోసం 34,992 కోట్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద 3672 కోట్లు, జల్ జీవన్ మిషన్ కింద 1588 కోట్లు, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద 10,086 కోట్లు, రైతులకు కనీస మద్దతు ధర చెల్లించి ధాన్యం సేకరించడం కోసం 1,86,640 కోట్లు, రైతులకు ఎరువుల సబ్సిడీ కోసం 46,000 కోట్లు, రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ కోసం 6338 కోట్లు, వరంగల్ ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలకు 240 కోట్లు, ఆయుష్మాన్ భారత్ ద్వారా వెల్ నెస్ సెంటర్ల ఏర్పాటు కోసం 902 కోట్లు,జాతీయ ఆరోగ్య మిషన్ కింద 6968 కోట్లు, కరోనా వ్యాక్సిన్ ల కోసం 1800 కోట్లు,స్వచ్ఛభారత్ అభియాన్ కోసం 4418 కోట్లు,ప్రధానమంత్రి స్వనిధి యోజన కింద 848 కోట్లు,ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 1425 కోట్లు,రీజనల్ రింగ్ రోడ్డు కోసం 20,000కోట్లు,ప్రధానమంత్రి ముద్ర యోజన కింద 58,471 కోట్లు,విద్యావిభాగంలో వివిధ పథకాల కోసం 12,548 కోట్లు, షెడ్యూల్ కులాలు,తెగల అభివృద్ధి కోసం 3014 కోట్లు,పర్యాటక రంగ అభివృద్ధి కోసం 958 కోట్లు,మైనారిటీ సంక్షేమ పథకాలు అమలు కోసం 1214 కోట్లు ఈ విధంగా తెలంగాణ రాష్ట్రానికి మొత్తం 8,62,488 కోట్లు కేటాయించిందని అన్నారు.కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ఏనాడు వివక్ష చూపించలేదని చూపించదని అన్నారు.తెలంగాణ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ఎంపీలు పాటుపడతారని అందుకే బిజెపి ఎంపీలను ప్రజలు గెలిపించారని అన్నారు. బిజెపి ఎంపీలు తెలంగాణ ప్రజల విశ్వాసాలను నమ్మకాలను వమ్ము చేయరని తెలంగాణ అభివృద్ధిలో బిజెపి ఎంపీల పాత్ర క్రియాశీలకంగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేయడమే వీరి నైజం అని అన్నారు.

## విద్యారంగంపై రాష్ట్ర బడ్జెట్లో చిన్న చూపు సిగ్గుచేటు

**జన్నారం, జూలై 25,సూర్య మేజర్ న్యూస్ :**



వెంటనే రాష్ట్ర బడ్జెట్ సవరించి 30% నిధులు కేటాయించాలి అని టి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి గొల్లపెల్లి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ 2,91,191 కోట్ల రూపాయలలో విద్య రంగానికి కేవలం 7.31%(21,292 కోట్లు) నిధులు కేటాయించడం సిగ్గుచేటు అని అన్నారు. వెంటనే రాష్ట్ర బడ్జెట్ సవరించి 30 శాతం నిధులు విద్యా రంగానికి కేటాయించాలని టిఎస్యు తెలంగాణ విద్యార్థి సంఘం తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

**వినూత్న రీతిలో**

## నిరసన తెలిపిన కుబీర్ గ్రామ యువకులు

**కుబీర్,జూలై 25,సూర్య మేజర్ న్యూస్**
సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ డాక్టర్ సాప పండరి ఆధ్వర్యంలో కుబీర్ గ్రామ యువకులతో కలిసి వరద నీటిలో వరి పంటనారు వేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సిమెంట్ ఫ్లోరింగ్ పనులు చేపట్టాలని,చెత్తా చెదారం,ప్రైవేటు వాహనాలను తొలగించి పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా,శోభయామానంగా ఆసుపత్రి ఉండేటట్లు చూడాలని మెడికల్ ఆఫీసర్ వసుంధర కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది,ల్యాబ్ టెక్నీషియన్ రాధిక,ఫార్మసిస్ట్సల్లఆనంద్,గ్రామయువకులుబొమ్మడి మల్లేష్,రావుల సాయినాథ్,గాజుల దత్తాత్రి, ఠాకూర్ రాజు, రావుల సంటి, ధనగరి సాయినాథ్,దుర్గా సింగ్ పలువురు యువకులు పాల్గొన్నారు.



**మూడు మండలాలకు**

# నిలిచిపోనున్న రాకపోకలు

**సిర్పూర్ (టి) జూలై 25 ,సూర్య మేజర్ న్యూస్:**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు మహారాష్ట్రలోని ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడంతో పెన్ గంగాలో నీటి ప్రవాహం ఉధృతం కావడం వల్ల , సిర్పూర్ టి మండలంలోని పారీగాం బ్రిడ్జి వద్ద బ్యాక్ వాటర్ నిలిచిపోతుంది.. ఈరోజు రాత్రి వరకు బ్యాక్ వాటర్ బ్రిడ్జి పైకి వచ్చే సూచనలు ఉండడంతో మూడు మండలాలకు రాకపోకలు నిలిచిపోయే అవకాశాలు ఉన్నాయి. సిర్పూర్ మీదుగా కౌటాల చింతలమానపల్లి ,బెజ్జూర్ వెళ్లే మార్గం అంతరాయం ఏర్పడనుంది. గతంలో తాడి చెట్టు వద్ద చిన్నపాటి వర్షాలు సైతం నీరు నిలిచిపోయి రాకపోకలు అంతరాయం జరుగుతుండగా, తాడిచెట్టు ఒరే వద్ద శాశ్వత పరిష్కారం కింద బ్రిడ్జి నిర్మాణం చేపట్టగా, తాడిచెట్టు వారి వద్ద నీరు నిలవకుండా రాకపోకలు నిరంతరాయంగా సాగుతున్నాయి. పారీగాం వద్ద గత సంవత్సరం సైతం పెన్గంగా ఉధృత ప్రవాహానికి బ్యాక్ వాటర్ నిలిచిపోవడం వల్ల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. అధికారులు ఇప్పటికైనా పారిగాం బ్రిడ్జి వద్ద శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు



బీసీ (డి) లో ఉన్న ముదిరాజ్‌లను

# బిసి (ఏ) లోకి మార్చాలి



**తలమడుగు,జులై 25,సూర్య మేజర్ న్యూస్**

విద్యలో వెనుకబడి ఉన్న కారణంగా ముదిరాజుల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ ఉపాధ్యక్షులు బొజ్జ ప్రవీణ్ కోరారు. తలమడుగు మండల కేంద్రంలో తాసిల్దార్ రాజ్ మోహన్ కి మండల ముదిరాజ్ సంగం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. సంఘం సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ కులస్తులు దాదాపుగా 14% ఉన్నారు మమ్మల్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని కోరారు. శాసనసభ ఎన్నికల్లో ఈ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా బీసీ డీ లో ఉన్న మమ్మల్ని బిసి ఏ లోకి పునరుద్ధరించాలని సూచించారు. ముదిరాజుల అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం ఆలోచించి ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ లను ఏర్పాటు చేస్తూ ప్రకటించినందుకు సంతోషంగా ఉందని దానికి ప్రతి ఏడాది రూ. 1000 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. తెనుగు, ముత్తరాశి, ముదిరాజ్, బేస్త, గంగపుత్ర మరియు గుండ్ల కులాలకు మాత్రమే చెరువుకుంటలపై మత్స్య సంపదపై హక్కులు కల్పించే విధంగా చట్టపరమై ఆదేశాలు జారీ చేయాలని కోరారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం రూ.1000 కోట్లు నిధులు మంజూరు చేసి 75% సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలి తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించి దానికి ఒక ముదిరాజ్ ను మాత్రమే చైర్మన్‌గా నియమించాలని విజ్ఞప్తి చేశారు. మత్స్య అభివృద్ధి కోసం మత్స్య కో-ఆపరేటివ్ ఫెడరేషన్ ను కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్ మరియు పాలక మండలేని నియమించాలి. 50 సంవత్సరాల నుండి చేనేత, గౌడ కార్మికులకు ఇస్తున్నట్లుగా ముదిరాజ్ మత్స్యకారులకు ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలి. ఉచిత చేప పిల్ల పంపిణీ 100% మత్స్యకారులకు చేరే విధంగా పంపిణీ చేయాలి లేదా దానికి సమానమైన నగదును సొసైటీలకు అందజేయాలి. రాజకీయరంగంలో ముదిరాజ్ ప్రాతిథ్యం పెంచడానికి మంత్రివర్గంలో స్థానం ఇస్తూ మరియు తెలంగాణ శాసనమండలిలో మూడు స్థానాలు రాజ్యసభలో ఒక స్థానం దాదాపు 10% కార్పొరేషన్‌లో ముదిరాజులను చైర్మన్గా నియమించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకల రవికాంత్ యాదవ్,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు బొజ్జ ప్రవీణ్, ముదిరాజ్ గ్రామ అధ్యక్షులు రమకాంత్, గణేష్, ముఖ్య నేతలు మోతే శ్రీనివాస్, నవీన్, మచ్చేందర్, శ్రీనివాస్,నరసయ్య సతీష్, దత్తు, మణికంఠ, సుదర్శన్, పటాన్, శ్రీపతి సంఘం సభ్యులు ఉన్నారు.

## ప్రజలు జాగ్రత్తగా ఉండాలి ఎంపీడీవో

**నేరడిగొండ, జులై 25, సూర్య మేజర్**

భారీ వర్షాలు పడుతున్న సందర్భంగా మండలంలోని గాంధారి, గాజిలి, గ్రామాలను సందర్శించిన ఎంపీడీవో రాజ్ వీర్,భారీ వర్షాలు పడుతున్న కారణంగాలోతట్టు ప్రాంతల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వర్షాల కారణంగా చెరువులలో నీటి ప్రవాహం పెద్ద ఎత్తున ప్రవహిస్తున్నాయని గ్రామస్తులు ఎవరు చెరువుల వద్దకు వెళ్లకూడదని,ఏమైనాసమస్యలు ఉంటే తెలియపరచాలని, గ్రామస్తుల అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, ఏ పీ ఓ వసంత్, గ్రామ పరిశుద్ధ కార్మికులు ఉన్నారు.



## జర్నలిస్టును బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### -బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి

**భైంసా,జులై 25,సూర్య మేజర్ న్యూస్**



ఆదిలాబాద్ టివి9 స్టాఫర్ నరేష్‌ను బెదిరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి అనుచరులపై చర్య తీసుకోవాలని బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి డిమాండు చేశారు.ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టులపై అధికార,అహంకారంతో జర్నలిస్టును బెదిరించడం ప్రజా స్వామ్యానికే సిగ్గు చేటు అని అన్నారు.ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో జర్నలిస్టులకు మద్దతుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని అన్నారు.

భాష్యం పాఠశాలలో

## ఘనంగా "కార్గిల్ విజయ్ దివస్"కార్యక్రమం



**నిర్మల్,జులై 25,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాష్యం ఉన్నత పాఠశాలలో "కార్గిల్ విజయ్ దివాస్"కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికుల త్యాగాలను స్మరిస్తూ వారి చిత్ర పటాలకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ ప్రియా కపిల్,కరస్పాండెంట్ కౌశిక్,ప్రిన్సిపాల్ ప్రశాంత్,ఉపాధ్యాయులు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఆబ్కారీ అధికారుల దాడులు

### - బెల్లం, పట్టిక స్వాధీనం

**జన్నారం, జూలై 25,సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలోని పలు గ్రామాలలో లక్షెట్టిపేట్ ఆబ్కారీ అధికారుల ఆధ్వర్యంలో బుధ, గురువారాలలో ముమ్మరంగా దాడులు చేసి నాటు సారాకు ఉపయోగించే బెల్లం, పటికలను స్వాధీనం చేసుకున్నట్లు లక్షెట్టిపేట ఆబ్కారీ సీఐ నర్సింలు తెలిపారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఆబ్కారీ డిప్యూటీ కమిషనర్ నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా అధికారి నందగోపాల్ ఆధ్వర్యంలో దాడులు జరపడం జరిగిందని తెలిపారు. చింతగూడలో బాణావత్ తుకారాం వద్ద 100 కిలోల బెల్లం, అలాగే జన్నారంలో బండారు లక్ష్మీనారాయణ వద్ద 20 కిలోల బెల్లం తో పాటు 25 కిలోల పట్టిక, రేండ్లగూడలో బాణావత్ గురువయ్య వద్ద రెండు లీటర్ల నాటు సారా, పొనకల్ లో ఆకుల శంకరయ్య వద్ద ఆరు లీటర్ల నాటుసారా, గాజుల స్వామి వద్ద రెండు లీటర్ల నాటు సారా, వట్టెం కిష్టయ్య వద్ద ఆరు లీటర్ల నాటు సారా, జన్నారంలో నారాయణ వద్ద 26 కిలోల బెల్లం ఐదు కిలోల పటికను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సీఐ నర్సింలు తెలిపారు. ఈ దాడిలో ఎన్ఫోర్స్ మెంట్ సీఐ గంగారెడ్డి సిబ్బంది, జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ సమ్మయ్య సిబ్బంది, లక్షెట్టిపెట్ ఆబ్కారీ ఎస్ఐ సిబ్బంది ఉన్నారు.



బెల్లంపల్లి డిగ్రీ కళాశాలను

# సందర్శించిన కేయూ బృందం

### - సిడిసి డీన్ ప్రొఫెసర్ రామచంద్రం ఆధ్వర్యంలో అధికారుల పర్యటన - అందివస్తున్న ఉన్నత విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపు



**బెల్లంపల్లి, జూలై 25, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో పీజీ కోర్సులను ప్రవేశపట్టనున్న నేపథ్యంలో కాకతీయ యూనివర్సిటీ అధికారుల బృందం కళాశాలను గురువారం సందర్శించింది. వరంగల్ లోని కేయూ సీడీసీ డీన్ ప్రొఫెసర్ రామచంద్రం ఆధ్వర్యంలో పలువురు అధికారుల బృందం ఈ మేరకు గురువారం బెల్లంపల్లి డిగ్రీ కళాశాలకు వచ్చారు. ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్ వారిని గౌరవ మర్యాదలతో ఆహ్వానించారు.

### వసతులు.. విద్యావసరాలు

బెల్లంపల్లి పరిసర ప్రాంతాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యావసరాలు మరియు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇందుకు తగ్గ వసతులు తదితర అంశాలను ఈ సందర్భంగా కేయూ బృందం పరిశీలించింది. ఈ విద్యా సంవత్సరం నుంచి రెగ్యులర్ ప్రాతిపదికన పీజీ కోర్సులను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఈ ప్రాంత డిగ్రీ పూర్తి చేసిన మరియు చేయబోతున్న విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అత్యంత సమర్థవంతమైన ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కళాశాల గొప్ప రీతిలో అభివృద్ధి చెందుతూ ముందడుగు వేస్తోందని కితాబిచ్చారు.

### పీజీ కోర్సుల్ని వినియోగించుకోండి

బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం మరియు పరిసర ప్రాంతాల డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం నుంచి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభం కానున్న పీజీ కోర్సులను వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ కోరారు. ఉన్నతమైన పీజీ విద్యను అర్హులైన అధ్యాపకుల ద్వారా బోధింపచేస్తామని తెలిపారు. కాగా, ఈ సందర్భంగా కేయూ బృందంతోపాటు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఎలా వెళ్లాలి సార్..?

**జైనూర్ జులై25 సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండలంలో గత 2 రోజుల నుంచి ఎడతెరిపి వర్షం కురుస్తుంది. దీంతో మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ఆవరణలో ఉన్న మట్టి రోడ్డు చినుకు పడితే చిత్తడిగా మారుతోంది. దీంతో పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు ఇబ్బందులు ఏదుర్కొంటున్నారు. కాగా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పాఠశాల ఆవరణలో రోడ్డు మంజూరు చేయాలని కోరుతున్నారు. కనీసం రోడ్డు మార్గం కూడా లేని పరిస్థితి రోడ్డు లేక పూర్తవుతున్న వర్షం వస్తే రోడ్డు బురద బురద అవుతుందని అన్నారు.కానీ రోడ్డు విషయంలో మాత్రం ఈ చొరవ తీసుకోకుండా వ్యవహరిస్తున్నారు. ప్రజలు రోడ్డు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఏ అధికారులు కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు తులుపుతున్నరు. రోడ్ సరైన.రోడ్డు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న.



సూర్య


## యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వెయ్యాలి

మొదటి పేజీ తరువాయి....

ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది. దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు నైపుణ్యం అవసరం, దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువత సొంతం. మార్పు రావాల్సింది యువతలో మార్పు తేవాల్సింది కూడా యువతే. దురదృష్టవశత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తెలియాడి జ్ఞానాన్ని విచక్షణను శక్తి సామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నారు, గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతుంది. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వెయ్యాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా కంకణం కట్టుకుంది, దీనికి తోడు ప్రభుత్వం కూడా వీటిని పూర్తిగా నిషేధించే విధంగా చట్టం చేయాలి, తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి దందా విస్తరిస్తుంది, అంతేకాదు కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మాదక ద్రవ్యాలు మహారాష్ట్ర సరిహద్దుల నుంచి పూర్తిగా విస్తరిస్తున్నాయి బడి పిల్లల నుంచి కాలేజీ వరకు ఈ మహమ్మారి చేరుకుంది, బడి పిల్లల నుంచి యూనివర్సిటీ దాకా రోజు కూలి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు ముఖ్యంగా వ్యాపారవేతలు ఈ మత్తు మహమ్మారికి బానిసలౌతున్నారు, సామాజిక న్యాయం, సాధికారతపై ఏర్పాటైన పార్లమెంటరీ స్థాయి నివేదిక ప్రకారం రాష్ట్రంలో 29 లక్షల మంది మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిసింది, గంజి కొనడానికి డబ్బుల్వి లేదని కన్నవారిని కను తీర్చిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి, పూర్తిస్థాయిలో జిల్లాలో ఈ మహమ్మారిని తరిమికొట్టేందుకు విద్య సంస్థలలో సదస్సులు ప్రభుత్వం నిర్వహించాలని పూర్తి అవగాహన తీసుకురావాలని మాదకద్రవ్యాలు వ్యాపారం చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని పీడి యాక్టివ్ నమోదు చేయాలని యువతను కాపాడాలని జిల్లా కలెక్టర్ ద్వారా పోస్టర్లు విడుదల చేయడం జరిగింది, ఈ మహమ్మారిని తరిమికొట్టేందుకు డివైఎఫ్ఐ జిల్లాలో ఈనెల 22 నుంచి ఆగస్టు 15 వరకు జిల్లాలో సదస్సులు ర్యాలీలు సంతకాలను సేకరణలు సేకరించి గంజాయి డ్రగ్స్ నిర్మూలనకై యువతను మంచి దారిలో నడిపించేందుకు సహాయశక్తుల ప్రయత్నం చేస్తామని అన్నారు జిల్లా కలెక్టర్ స్పందించి డివైఎఫ్ఐ తీసుకున్న నిర్ణయం మంచిది, గంజాయి డ్రగ్స్ నిర్మూలించాలంటే జిల్లాలో ఉన్న అందరి సాకారం అవసరం వీటి పైన ప్రభుత్వము ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకుంది దాన్ని అమలు చేసే విధంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని, గంజాయి మొక్కలు నాటే వారిపై డ్రగ్స్ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని చట్టపరమైన కేసులు నమోదు చేసే విధంగా చర్యలు చేపడతామని అన్నారు, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య తీసుకున్న గంజాయి డ్రగ్స్ ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదాం యువతను ఈ మాదక ద్రవ్యాల పై చెడు దారిన పట్టకుండా అందరి సహాయ సహకారాలు అవసరమని డివైఎఫ్ఐ నిర్వహించే సదస్సులకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందిస్తూ భాగస్వాములు కావాలని డివైఎఫ్ఐ నాయకులు కోరారు, లిఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు కోరంగి మాల శ్రీ, సిఐటియు జిల్లా అధ్యక్షులు జాదోవ్ రాజేందర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టీకానంద్,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు చాపిడి శ్రావణి,దుర్గం నిఖిల్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు వడ్లూరి శ్రీకాంత్, ఆత్మకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### గర్భిణీని ముందస్తుగా
## ఆసుపత్రికి తరలించిన హెల్త్ అసిస్టెంట్

**వేమనపల్లి, సూర్య మేజర్ న్యూస్**



గర్భిణీని ముందస్తుగా హాస్పిటల్ తరలించిన హెల్త్ అసిస్టెంట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రాణహిత నది వరద ముంపు గ్రామమైన సుంపుటం రహదారి పైన వరద తీవ్రత పెరగడం తో జాజులపేట నుండి దన్నూరి భారతి వైఫ్ ఆఫ్ మహేష్ అనే నిండు గర్భిణిని ముందు జాగ్రత్త చర్యగా 108 వాహనం ద్వారా చెన్నూర్ సివిల్ ఆసుపత్రికి గురువారం . షిఫ్ట్ చేయడం జరిగింది. భారతి నాలుగవ కాన్పు ఆగస్టు మొదటి వారంలో డెలివరీ డేట్ ఉంది ఉన్నందున పోలీస్ సిబ్బంది ఎస్సై శ్యాం పటేల్ దగ్గర ఉండి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాంశెట్టి బాపు ఆశా కార్యకర్త శారద 108 పి రమేష్ ,పైలెట్ ఇమామ్ షరీఫ్ పాల్గొన్నారు.

## నూతన వార్డు కమిటీ ఎన్నిక

**శ్రీరాంపూర్, జులై 25, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు యందు



మంచిర్యాల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా అధ్యక్షురాలు సురేఖ ఆదేశాల మేరకు నూతన వార్డ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నూరు నియోజకవర్గ, టీపీసీసీ సభ్యులు నూకల రమేష్, జిల్లా నాయకులు భూపతి శ్రీనివాస్, ధరణి మధు, శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్ తోట శ్రీనివాస్, కృష్ణారావు పాల్గొని నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. 13వ వార్డులోని ప్రజల అభిప్రాయాల మేరకు నూతన కమిటీలో వార్డ్ అధ్యక్షుడిగా దొమ్మటి కిరణ్, ఉపాధ్యక్షులుగా దార వంశీకృష్ణ, మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా పెట్టం శ్రీనివాస్, వార్డ్ యూత్ అధ్యక్షునిగా కంచం సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా దార గీత కృష్ణ, మహిళా వార్డు అధ్యక్షురాలిగా అంకం మాధవి, ఉపాధ్యక్షురాలుగా లక్ష్మి, ప్రధాన కార్యదర్శులుగా అరుణను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారందరూ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి రానున్న రోజుల్లో కృషి చేస్తామని ఈ అవకాశం ఇచ్చిన మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, జిల్లా అధ్యక్షురాలు సురేఖ కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## అంతర్ రాష్ట్ర రాకపోకలకు అంతరాయం

### - పెన్ గంగాలో పెరుగుతున్న నీటిమట్టం బ్రిడ్జి పైకి చేరనున్న ప్రవాహం - పలు ప్రాంతాల్లో స్తంభించనున్న రాకపోకలు



**సిర్పూర్ (టి) జూలై 25, సూర్య మేజర్ న్యూస్:**

మహారాష్ట్రలో ప్రాజెక్టుల గేట్లు ఎత్తి వేయడం వల్ల పెనుగంగా ఉధృతంగా ప్రవహిస్తుంది,పెన్ గంగాలో నీటి ప్రవాహం పెరుగుతుండడంతో గురువారం రాత్రి వరకు వెంకటరావుపేట సమీపంలోని బ్రిడ్జి పై నుండి నీళ్లు ప్రవహించే విధంగా నేటి ఉధృత కొనసాగుతుంది, సమీపంలోని మహారాష్ట్రకు వెంకటరావుపేట్ బ్రిడ్జి నుండి రాకపోకలు నిలిచిపోనున్నాయి, సిర్పూర్ టి మండలంలోని హుడికిలి సమీపంలో సైతం పెన్గంగా ఉధృత ప్రవాహానికి బ్యాక్ వాటర్ నిలిచిపోయే సూచనలు కనిపించి ఉండడంతో. జక్కాపూర్ మాకిడి తోపాటు మహారాష్ట్రకు వెళ్లే రహదారి లో సైతం రాకపోకలు నిలిచిపోనున్నాయి.సిర్పూర్ ఎస్సై డికొండ రమేష్ ఆధ్వర్యంలో వెంకట్రావుపేట బ్రిడ్జి వద్ద బందోబస్తు నిర్వహించి పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు సూచనలు తెలియజేస్తున్నారు గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడంతో నీటి ఉధృతం పెరగడంతో ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిస్థితులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. అత్యవసరాలు ఉంటేనే బయటికి రావలసిందిగా వారు సూచించారు.

## వర్షంతో కూలిన రెండిళ్ళు

### -నిరాశ్రయులైన కుటుంబం- బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందజేయాలని ఎమ్మార్వోను కోరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి

**తలమడుగు,జులై25,సూర్య మేజర్ న్యూస్**

గత నాలుగు రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షానికి తలమడుగు మండలంలోని అర్లి (కే) గ్రామానికి చెందిన బోండ్ల మల్లికార్జున్ ,పోతుగంటి నర్మద నివాస గృహాలు వర్షానికి



కృంగిపోయి పడిపోవడంతో ఇల్లు కూలిపోవడం వల్ల ఆ కుటుంబాలు ఆవేదన వ్యక్తం చెందడం జరిగింది వారిని బిఆర్ఎస్ మండల నాయకులు సురేందర్ రెడ్డి తీసుకొని వచ్చి మండల తాసిల్దార్ రాజ్ మోహన్ కి తక్షణ సాయం అందించాలని అదేవిధంగా ప్రభుత్వం అందజేసే నూతన గృహాలలో కూడా వీళ్ళ పేర్లు ఉండేలా కృషి చేయాలని కోరారు. తాసిల్దార్ రాజ్ మోహన్ స్వయంగా వెళ్లి ఆ ఇళ్లను పరిశీలించారు. తాసిల్దార్ స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## జీవరాశి మనుగడకు చెట్లే ప్రాణాధారం

### -జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**తిర్యాణి,జులై25,సూర్య మేజర్ న్యూస్**

జీవరాశి మనుగడకు చెట్లే ప్రాణాధారమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా తిర్యాణి మండలం ఖైరిగూడలో ఓపెన్ కాస్ట్ సింగరేణి, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమానికి జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్, జిల్లా ఎస్.పి., ఏరియా జనరల్ మేనేజర్ లతో కలిసి హాజరై మొక్కలు నాటారు. జీవరాశి మనుగడకు చెట్లే ప్రాణాధారమని, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. తమ వంతు మొక్కలు నాటి సంరక్షించాలని, భావితరాలకు మంచి వాతావరణం అందించడం బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 53లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని,అన్ని శాఖల సమన్వయంతో సకాలంలో లక్ష్యాన్ని పూర్తి చేయాలని అన్నారు.వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణంలో తేమ ఉన్నందున మొక్కలు నాటేందుకు ఇది సరైన సమయమని, ప్రతిఒక్కరు తమవంతుగామొక్కలునాటి సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై వరినాట్లు వేస్తూ యువకులనిసరన



**ముధోల్ జూలై 25, సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రం నుంచి లోకేశ్వరం మండల కేంద్రానికి వెళ్లే బురద రోడ్డుపై గురువారం యువకులు వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఇటీవల కురిసిన వర్షానికి నీరు నిలిచి బురదమయంగా మారింది.వారు మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికే రోడ్డుపై నీరు నిలవడంతో బురదమయంగా మారుతోందని దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు.

### ఆర్టీసీ ఆధ్వర్యంలో
## ప్రమాద రహిత వారోత్సవాలు: డీఎస్పీ

**నిర్మల్ జూలై 25, సూర్య మేజర్ న్యూస్**



రోడ్డు ప్రమాదాల నివారణకు ఆర్టీసీ డ్రైవర్లు పాటుపడాలని నిర్మల్ డీఎస్పీ రంగారెడ్డి అన్నారు.గురువారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక నిర్మల్ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలను నిర్వహించారు. ఈనెల 30 వరకు ఈ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించి బస్సులను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

### పంచాయతీ
## కార్యదర్శులకు సన్మానం

**ముధోల్ జూలై 25, సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలం అష్ట గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన గంగాధర్ ను మాజీ ప్రజా ప్రతినిధులు సన్మానించారు. అదేవిధంగా గతంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన పోతన్న యాదవ్ ను సన్మానించి వీడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుకన్య రమేష్, ఎంపీటీసీ సునీత పోశెట్టి, మాజీ ఉపసర్పంచ్ సంధ్య సునీల్, వీడీసీ నాయకులు మోహన్ రెడ్డి, మురళి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### స్వర్ణ ప్రాజెక్టును సందర్శించిన
## నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల

**సారంగాపూర్ జూలై 25 సూర్య మేజర్ న్యూస్**

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల అన్నారు. గురువారం సారంగాపూర్లోని స్వర్ణ ప్రాజెక్టును ఆమె సందర్శించారు. ప్రాజెక్టులోని నీటి వివరాలను జిల్లా ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గేట్లు ఎత్తే ముందు



ప్రజలకు ముందస్తు సూచనలు ఇవ్వాలన్నారు. ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

### నెన్నెల పోలీస్ స్టేషన్
## సందర్శించిన డిసిపి అయిన భాస్కర్



**బెల్లంపల్లి టౌన్ జూలై 25 సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల డిసిపి అయిన భాస్కర్ ఐపిఎస్ నెన్నెల పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భనలో డిసిపితో పాటు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ కూడా సందర్శించడం జరిగింది. ఈ సందర్భనలో భాగంగా డిసిపి పోలీస్ స్టేషన్లో ఉన్న అన్ని రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. మరియు రిసెప్షన్ ఆఫీసర్ యొక్క విధుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అంతేకాకుండా నెన్నెల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. పోలీస్ స్టేషన్కి వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి అని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెన్నెల ఎస్ ఐ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి
## జాదవ్ అశోక్ నాయక్ కి ఘన సన్మానం
### - సన్మానించిన డి టి డి ఓ జాదావ్ అంబాజీ నాయక్

**నిర్మల్ జూలై 25, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం డి టి డి ఓ ఆఫీస్ లో నూతనంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా జాదవ్ అశోక్ నాయక్ ని నిర్మల్ జిల్లా డి టి డి ఓ అధికారి జాదవ్ అంబాజీ నాయక్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ ఎం ఓ శివాజీ, రాహుల్, ధన్సింగ్ ,రోహిదాస్ నాయక్, సూర్యకాంత్, గోవింద్ నాయక్, జగదీష్ ,రాజేందర్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు,



## జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**ఇచ్చోడ, జూలై 25 సూర్య మేజర్ న్యూస్ :**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ,జూనియర్ కళాశాలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇచ్చోడ పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇచ్చోడ ఎ.ఎస్.ఐ. లక్ష్మీనారాయణ చారి విద్యార్థులు మొబైల్ కు వచ్చిన లింక్ లను ఓపెన్ చేయవద్దని... ఫోన్లో ఎవరైనా వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఎలాంటి సందర్భంలో కూడా ఇవ్వవద్దని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్,లెక్చరర్లు,బోధనేతర సిబ్బంది, ఇచ్చోడ పోలీసులు ఇసాక్,సురేష్, వినాయక్, కిష్టయ్య ,విద్యార్థులు పాల్గొన్నారు.

### బదిలీపై వెళ్తున్న
## ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం

**సారంగాపూర్ జూలై 25 సూర్య మేజర్ న్యూస్**

బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యా యురాలు రమా కల్యాణిని పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. సారంగాపూర్ మండలం జాం సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రధానోపాధ్యా యులుగా గత 8 సంవత్సరాలు పనిచేస్తున్న రమా కల్యాణి బదిలీపై లక్షెట్టి పేట సాంఘిక సంక్షేమ పాఠశాలకు వెళ్తున్న



సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి ఆమెను శాలువాతో సత్కరించారు. ప్రతి ప్రధానోపాధ్యా యులకు బదిలి సాధారణమన్నారు.

## ఖానాపూర్లో రాకపోకలకు అంతరాయం

**ఖానాపూర్ రూరల్ జూలై 25 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు ఆగిపోవడంతో ప్రతినిత్యం వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. కొన్నిసార్లు వాహనాలు జామ్ అవుతున్నాయి. గురువారం రోజు సాయంత్రం మెట్పల్లి వైపు వెళ్తున్న కంటైనర్, నిర్మల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు తెలంగాణ చౌరస్తా వద్ద ఎదురెదురుగా రావడంతో ఎక్కడి వాహనాల అక్కడే నిలిచిపోయినవి. చౌరస్తా వద్ద రోడ్డు ఇరుకుగా ఉండడంతో కంటైనర్ వెళ్లడానికి చాలా సమయం పట్టింది. తెలంగాణ ప్రభుత్వం, రాజకీయ నాయకులు, సంబంధిత అధికారులు రోడ్డు వెడల్పుపై దృష్టి పెట్టి తక్షణమే రోడ్డు వెడల్పు పనులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కొన్ని సంవత్సరాల నుండి నత్తనడకన సాగుతున్న పనులు ఎప్పుడు పూర్తవుతాయోనని ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వాలు మారిన పనులు ముందుకు సాగకపోవడంతో ప్రజలు అసహనానికి గురవుతున్నారు.



ధరణి దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జూలై 25, సూర్య మేజర్ న్యూస్**

ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల, డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారులతో ధరణి, ప్రభుత్వ స్థలాల రక్షణ, వివిధ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారం, మండలాల వారీగా వివిధ దరఖాస్తులు, ఇప్పటివరకు పరిష్కరించినవి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు అక్రమణకు గురి కాకుండా అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు చెరువు భూములను కబ్జా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైన దృశ్య విద్యార్థులకు ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు వెంటనే జారీ చేయాలని, అలాగే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను సకాలంలో అందజేయాలని సూచించారు. ధరణి దరఖాస్తులు, వివిధ మాడ్యూల్స్, సెషన్స్, కోర్టు కేసులు తదితర అంశాలపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, కలెక్టరేట్ ఏవో సూర్యారావు, తహసిల్దార్లు, ఈడీఎం నదీం, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమలపై మహిళలకు

# అవగాహన కార్యక్రమం

**ఇచ్చోడ జులై 25 సూర్య మేజర్ న్యూస్ :**

ఇచ్చోడ మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా సమైక్య సంఘాలకు పాడి పరిశ్రమ గేదెల పెంపకం పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డి వి హెచ్ ఓ, భనోత్ కిషన్ స్వయం ఉపాధి పథకాల ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డీ ఏ బండారి నీలేష్, ఏపిఎం సిసి, పశు వైద్యాధికారులు, మహిళ సమైక్య అధికారులు తదితరులున్నారు.



సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా

# అన్ని రకాల చర్యలు చేపట్టాలి

**- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్**




**నిర్మల్ జూలై 25, సూర్య మేజర్ న్యూస్**

సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మంగళ, శుక్రవారాల్లో తప్పనిసరిగా డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కాలానుగుణ వ్యాధులైన డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా వంటి వ్యాధులు వ్యాపించకుండా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పకడ్బందీగా పారిశుద్ధ్యాన్ని నిర్వహించాలన్నారు. దోమలు వ్యాపించకుండా ఉండేందుకు అన్ని ప్రాంతాలలో ఫాగింగ్ నిర్వహించి, దోమ నివారణ రసాయనాలను పిచికారి చేయాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేసి దోమల వృద్ధిని అరికట్టాలన్నారు. ప్రతిరోజు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సర్వేలు నిర్వహించి, ఇండ్లలో నీరు నిల్వ ఉన్నట్లు గుర్తిస్తే వాటిని తొలగింపజేయాలని తెలిపారు. జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి రక్త పరీక్షలు చేయాలన్నారు. డ్రైడే కార్యక్రమాలు, వ్యాధుల వ్యాప్తి, నివారణ చర్యల వంటి వాటిపై అవగాహన కల్పించాలన్నారు. రెండో విడత ఫీవర్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అన్ని విద్యాసంస్థల్లో ఫీవర్ సర్వేలను, ఫాగింగ్ చేపట్టాలన్నారు. అన్ని ప్రైవేట్ విద్యా సంస్థల్లో కూడా మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందున రోడ్లు బాగాలేని గ్రామాలలో ప్రసవాలకు దగ్గరగా ఉన్న మహిళలను గుర్తించి, వారిని బర్త్ వెయిటింగ్ రూమ్ లకు తరలించాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి వాటిని ఖాళీ చేయించాలని ఆదేశించారు. పిచ్చి మొక్కలు, పొదలను తొలగించి, నీరు నిల్వ ఉండకుండా గుంతలను పూడ్చాలన్నారు. కుక్క కాటుకు గురైన ప్రతీ ఒక్కరికీ యాంటీ రెబిస్ టీకాను వేయించాలని తెలిపారు.ఈ సమావేశంలో డీఎంహెచ్వో ధన్ రాజ్, జెడ్పి సీఈవో గోవింద్, డీఈవో రవీందర్ రెడ్డి, పంచాయితీ రాజ్, వైద్య శాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాని పై

# రాష్ట్ర బడ్జెట్లో చిన్న చూపు సిగ్గుచేటు

**- వెంటనే రాష్ట్ర బడ్జెట్ సవరించి 30% నిధులు కేటాయించాలి**

**- ఏ ఐ ఎస్ ఏ అధ్యక్షుడు అల్లి సాగర్ యాదవ్ డిమాండ్**

**బెల్లంపల్లి టౌన్, జులై 25 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన రాష్ట్ర 2,91,191 కోట్ల బడ్జెట్ లో విద్య రంగానికి కేవలం 7.31%(21,292 కోట్లు) నిధులు కేటాయించడం సిగ్గుచేటు. వెంటనే రాష్ట్ర బడ్జెట్ సవరించి 30 శాతం నిధులు విద్యా రంగానికి కేటాయించాలని ఏ ఐ ఎస్ ఏ అఖిలభారత విద్యార్థి సంఘం) తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. తెలిపారు ఇకనైనా ప్రభుత్వం ఆలోచించి విద్యార్థులు భవిష్యత్తు కాపాడాలని వారు తెలిపారు.

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాలలో

# విస్తృతంగా అవగాహనా కల్పించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**నిర్మల్ జూలై 25, సూర్య మేజర్ న్యూస్**

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా అవగాహనా కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులకు సూచించారు.గురువారం ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ప్రతినిధులు, ప్రభుత్వ శాఖల మండల, జిల్లా స్థాయి అధికారులతో ఆయన జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలనుండి నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. సమస్య పరిష్కారానికి నూతన ఆవిష్కరణలు తయారు చేసేలా గ్రామీణ యువతను ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి మండలం నుండి నూతన ఆవిష్కరణలను ఆగస్టు 3వ తేదీ లోపు 9100678543 నంబరుకు ఆవిష్కర్త యొక్క పేరు, చిరునామా, ఆవిష్కరణకు సంబంధించిన వివరాలు, ఫోటోలు, సంబంధిత వివరాలను వీడియో రూపంలో తీసి వాట్సప్ చేయాలని తెలిపారు. కలెక్టరేట్ లో ఆగస్టు 15వ తేదీన ఆవిష్కరణల యొక్క ప్రదర్శన, ఉత్తమ ఆవిష్కరణలను ఎంపిక చేసి బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని, నూతన ఆవిష్కర్తలను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ జూమ్ మీటింగ్ డిపిఓ శ్రీనివాస్, డీఆర్డీవో విజయలక్ష్మి, డీఏవో అంజి ప్రసాద్, డీఈవో రవీందర్ రెడ్డి, డిపిఆర్వో విష్ణువర్ధన్, ఈ డి ఎం నదీమ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన జీవితానికి పరిశుభ్రమైన నీటి

# వినియోగం, పారిశుద్ధ్యం ఎంతో ముఖ్యం

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**నిర్మల్ జూలై 25, సూర్య మేజర్ న్యూస్**

ఆరోగ్య జీవితానికి పరిశుభ్రమైన నీటి వినియోగం, పారిశుద్ధ్యం ఎంతో ముఖ్యమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో అప్మాస్ (ఏపిఎంఏఎస్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత అనే అంశంపై ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు పారిశుద్ధ్యం, మంచినీటి వినియోగం, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలన్నారు. వర్షాకాలం వ్యాధులు వ్యాపించకుండా ప్రతీ ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,సీజనల్ వ్యాధుల బారినపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ధన్ రాజ్, మున్సిపల్ కమిషనర్ సి వి ఎన్ రాజు, మెప్మా పీడీ సుభాష్, అప్మాస్ సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, మురళీ, బ్రహ్మాచారి, ప్రవీణ్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సూర్య



### ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను
## అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి
### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్


**నిర్మల్ జులై 25, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పొద్దుటూరి కాంప్లెక్స్ లో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం లబ్ధిదారులకు నిర్వహిస్తున్న శిక్షణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పి ఎం విశ్వకర్మ పథకానికి సంబంధించి లక్ష్యాలు, ఉద్దేశ్యాలను వడ్రంగి



లబ్ధిదారులకు వివరించారు. ప్రతి లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ వృత్తిలో నైపుణ్యాలను సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డీఎం నరసింహారెడ్డి, మెప్మా పీడీ సుభాష్, శిక్షణ నిర్వాహకులు రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఆదాయపు పన్ను రిటర్న్స్‌లో
## బోగస్ క్లెయిమ్ చేయరాదు
### - ఇన్కమ్ టాక్స్ అధికారులు




**మందమర్రి టౌన్, జులై 25, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి ఉద్యోగులు ఆదాయపు పన్ను రిటర్న్స్ దాఖలు చేసేటప్పుడు బోగస్ క్లెయిమ్ చేయరాదని, ఇన్కమ్ టాక్స్ అధికారి ఏ సూర్య భగవాన్, మంచిర్యాల ఐటీ కార్యాలయ సూపరింటెండెంట్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి లు సూచించారు. గురువారం మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ అధ్యక్షతన ఇన్కమ్ ట్యాక్స్ ఫైలింగ్‌లో బోగస్ క్లెయిమ్ లను నివారించడంలో తీసుకోవలసిన జాగ్రత్తలను సింగరేణి అధికారులకు, ఐటి అధికారులు వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీ అధికారులు మాట్లాడుతూ పరిమితి కంటే ఎక్కువ సంపాదిస్తే, మీరు ప్రతి సంవత్సరం ఆదాయపు పన్ను స్లాబ్ మేరకు నియమ నిబంధనల ప్రకారం భారత ప్రభుత్వానికి ఆదాయంపై పన్ను చెల్లించాలని, వార్షిక ప్రాతిపదికన మీ ఆదాయపు పన్ను రిటర్న్స్ (ఐటిఆర్) ఫైల్ చేయడం అవసరమని అన్నారు. ఇన్కమ్ టాక్స్ బోగస్ క్లెయిమ్స్ గురించి ఏరియాలో సంబంధిత అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం ఆసిఫ్, అన్ని గనుల సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలి
### - జీఎం ఏ మనోహర్



**మందమర్రి టౌన్, జులై 25, సూర్య మేజర్ న్యూస్.**

మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణను మన బాధ్యతగా తీసుకున్నప్పుడే అవి వృక్షాలుగా ఎదిగి, పర్యావరణ సమతుల్యానికి దోహదపడతాయని సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ సూచించారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి వృక్షారోపన్ అభయాన్ వనమహోత్సవం-2024 జార్ఖండ్‌లో గురువారం ప్రారంభించగా,



ఏరియాలో కేకే ఓసీపి రాళ్లవాగు లీజ్ హోల్డ్ ఏరియాలో ఏరియా జీఎం ఏ మనోహర్ అధ్యక్షతన జీఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది మూడు హెక్టార్లో వర్షాన్ని లెక్క చేయకుండా సుమారు 300 లకు పైగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఆర్డీవో పి హరికృష్ణ, బెల్లంపల్లి ఎఫ్డిఓ ఎం విజయ్ కుమార్, ఎఫ్ఆర్ఓ ఏ సుభాష్, కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జార?ండ్లో జరిగే వృక్షారోపన్, వన మహోత్సవం - 2024 కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించడానిని మొక్కలు నాటే ప్రాంతంలో లైవ్ స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం ఏ మనోహర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని తమ వంతు బాధ్యతగా స్వీకరించి, తమ తమ ప్రాంతాల్లో మొక్కలు పెంచి, వాటిని వృక్షాలుగా తీర్చిదిద్దడంతో, రాబోయే భావి తరాలకు మంచి పర్యావరణాన్ని అందించిన వారమవుతామని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతంలోని ప్రజలకు మొక్కలను పెంచి, పర్యావరణానికి దోహదం చేసే చర్యలు చేపడుతున్నామని అందులో భాగంగా ఉద్యోగులకు, చుట్టుపక్క ప్రాంత ప్రజలకు మొక్కలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం రాజేశ్వర్ రెడ్డి, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, ఏరియా సర్వేధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, ఈ అండ్ ఎం ఏజీఎం నాగరాజు, ఐఈడీ డీజీఎం రాజన్న, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి రమేష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఎన్విరాన్మెంటల్ అధికారి ప్రభాకర్, ఐటీ సీనియర్ ప్రోగ్రామర్ రవి, ఏఐటీయూసీ నాయకులు, ఏరియా ఉన్నత అధికారులు, జీఎం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం
### - సర్కిల్ సిఐ కే శశిధర్ రెడ్డి



**మందమర్రి టౌన్, జులై 25, సూర్య మేజర్ న్యూస్.**

సర్కిల్ పరిధిలో మాదక ద్రవ్యాలైన గంజాయి సరఫరా, విక్రయం, వినియోగంలో ఎంతటి వారు ఉన్న సహించేది లేదని, గంజాయి కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. రామగుండం కమిషనర్ శ్రీనివాస్, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఆదేశాల మేరకు గురువారం పోలీస్ శాఖ చేపడుతున్న రక్షణ చర్యలో భాగంగా మందమర్రి సర్కిల్ పోలీస్



స్టేషన్ లో గంజాయి అణచివేసేందుకు గంజాయికి బానిసై విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్న యువకులను గుర్తించి, యువకుల తల్లిదండ్రుల సమక్షంలో యువకులకు మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ మందమర్రి పట్టణంలో గ్రామాల్లో గంజాయి తాగే వారిపై నిరంతరం ప్రత్యేక నిఘా ఉంచామని, గంజాయి సంబంధిత నేరాలు చేసే వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. జనవరి నుండి ఇప్పటివరకు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 9 మంది గంజాయి అమ్మే నేరస్తులపై 6 ఎన్డీపీఎస్ కేసులు నమోదు చేసి, 3.3 కిలోల గంజాయిని, 13 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నామని, అదేవిధంగా 9 మంది పాత నేరస్తులపై హిస్టరీ షీట్స్ ను కూడ ఓపెన్ చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి తాగే అలవాటు ఉన్న యువకులను గుర్తించి, తల్లి తండ్రుల తో పాటుగా మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో గల డి అడిక్షన్ సెంటర్లో డాక్టర్ల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి, గంజాయి మానడానికి మందులను కూడ అందించామన్నారు. గంజాయిని అణచివేసేందుకు పాత నేరస్తులపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని, వారు తమ పద్ధతిని మార్చుకొని మంచిగా బతకాలని సూచించారు. గంజాయి అమ్మే వారు, రవాణా చేసే వారు, తాగే వారి గురించి , ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. గంజాయి నివారణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
### - ఎంపీడీవో రాజ్ వీర్

**నేరడిగొండ, జులై 25, సూర్య మేజర్**

భారీ వర్షాలు పడుతున్న సందర్భంగా మండలంలోని గాంధారి, గాజిలి, గ్రామాలను సందర్శించిన ఎంపీడీవో రాజ్ వీర్, భారీ వర్షాలు పడుతున్న కారణంగా లోతట్టు ప్రాంతల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వర్షాల కారణంగా చెరువులలో నీటి ప్రవాహం పెద్ద ఎత్తున ప్రవహిస్తున్నాయని గ్రామస్తులు ఎవరు చెరువుల వద్దకు వెళ్లకూడదని , ఏమైనా సమస్యలు ఉంటే తెలియపరచాలని, గ్రామస్తుల అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, ఏ పీ ఓ వసంత్, గ్రామ పరిశుద్ధ కార్మికులు ఉన్నారు.

### విద్యార్థులు సామాజిక అంశాలపై
## అవగాహన పెంచుకోవాలి: రవీందర్ రెడ్డి




**నిర్మల్ జూలై 25, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ రూరల్ మండలం అనంత పేట్ గ్రామంలోని మహాత్మ గాంధీ కస్తూర్బా పాఠశాలలో మిషన్ శక్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. సామాజిక అంశాల పైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ శ్రీలత, శైలజ, జ్యోతి, మౌనిక, కౌన్సిలర్ శరత్ తదితరులున్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో
## శిక్ష సప్తహ కార్యక్రమం



**నిర్మల్ జూలై 25, సూర్య మేజర్ న్యూస్**
మంజులాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం శిక్ష సప్తహ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నాల్గవరోజు విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పరీక్షల నిర్వహణ అధికారి సిద్ధ పద్మ మాట్లాడుతూ శిక్ష సప్తహ కార్యక్రమంలో విద్యార్థులకు విద్య పట్ల పలు అంశాలపై సూచనలు సలహాలు అందజేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### తైక్వాండో క్రీడ పట్ల
## విద్యార్థులు ఆసక్తి చూపాలి

**నిర్మల్ జూలై 25, సూర్య మేజర్ న్యూస్**
ఒలంపిక్ క్రీడ తైక్వాండో ఆట బంగారు భవిష్యత్తుకు బాటలాంటిదని నిర్మల్ డిస్ట్రిక్ ఛాంపియన్స్ తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి, జాతీయ స్థాయి క్రీడాకారుడు అక్షయ్ అన్నారు. నిర్మల్లో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థి క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అని సూచించారు. క్రీడ పట్ల ఆసక్తి చూపి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలుంటాయన్నారు.



## దోస్త్ ద్వారా డిగ్రీ కాలేజీలో స్పెషల్ అడ్మిషన్లు

**ముధోల్ జూలై 25, సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ డిగ్రీ కాలేజీలో దోస్త్ ద్వారా స్పెషల్ అడ్మిషన్ లు స్వీకరిస్తున్నట్లు గురువారం ప్రిన్సిపల్ సుధాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ పాసైన విద్యార్థిని, విద్యార్థులు, అడ్మిషన్ లు పొందాలని కోరారు. బి.కం కంప్యూటర్, బిఎస్సి లైఫ్ సైన్స్ బి. ఏ కోర్స్ లు అందుబాటులో ఉన్నయని తెలిపారు. ఈ నెల 25 నుంచి ఆగస్టు 2 వరకు స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్కు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఉంటుందని పేర్కొన్నారు.

## ముధోల్ ఈఓగా ప్రసాద్ గౌడ్ నియామకం

**ముధోల్ జూలై 25, సూర్య మేజర్ న్యూస్**
ముధోల్ గ్రామపంచాయతీ ఈఓగా ప్రసాద్ గౌడ్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. బోథ్ మండలంలోని పార్డి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి బదిలీపై ముధోల్కు వచ్చారు.ఇప్పటివరకు ఇక్కడ ఇన్చార్జ్ ఈఓగా అనూష విధులు నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది నూతన ఈఓగా బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్ గౌడ్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.



### నిజాయితి చాటు కున్న
## ఆర్టీసి కండక్టర్,డ్రైవర్

**నిర్మల్ జూలై 25, సూర్య మేజర్ న్యూస్**
నిజామాబాద్ నుండి నిర్మల్ వస్తున్న ఆర్టీసీ నిర్మల్ బస్సులో ఒక ప్రయాణికుడు 2 లక్షల రూపాయల బ్యాగు మరిచిపోయి బస్సు దిగి పోయాడు.బ్యాగును గమనించిన డ్రైవర్ తాజోద్దీన్,ఇ.నె!! 850456 కండక్టర్ వై.ఎల్. రాజు ఇ.నె!!850905 ఆ బ్యాగును బస్ డిపో కు తీసుకు వచ్చారు బస్ నంబర్ టి ఎస్ 18జడ్ 0076 తెరిచి చూడగా డబ్బుల కట్టలు ఉన్నాయి.బ్యాగులో ఉన్న సమాచారం ప్రకారం ప్రయాణికుడు సురేష్ ను బస్ డిపోకు పిలిపించి డ్యూటీ డ్రైవర్ తాజొద్దీన్,కండక్టర్ వై.ఎల్. రాజు.వారి ఆధ్వర్యములో అందజేసారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్,అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్ సెక్యూరిటీ విజిలెన్స్ ఎస్.ఐ.ఎస్.దయానంద్ విజిలెన్స్ హెడ్ గార్డ్ ప్రభుదాస్ కిష్టన్న,విజయ్ పాల్గొన్నారు.




## చెరిగి పోనిది, తరిగి పోనిది స్నేహబంధం ఒక్కటే
### - 1984-85 పూర్వ విద్యార్థుల అపురూప సమ్మేళనం
### - మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు



**మందమర్రి టౌన్, జులై 25, సూర్య మేజర్ న్యూస్.**
చెరిగి పోనిది, తరిగి పోనిది ఎంతో మధురమైన ఒక్క స్నేహబంధం మాత్రమే నని మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు అన్నారు. స్థానిక శ్రీ మంజునాథ ఫంక్షన్ హాల్ లో బుధవారం రాత్రి నిర్వహించిన 1984-85 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నల్లాల ఓదెలు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నల్లాల ఓదెలు మాట్లాడుతూ శారీరక బంధాల కంటే స్నేహబంధాలు ఎంతో గొప్పవని అన్నారు. 39 సంవత్సరాల క్రితం పదోవ తరగతి అనంతరం విడిపోయిన స్నేహితులందరూ ఇక్కడ కలుసుకోవడం ఎంతో అనుభూతిని ఇస్తుందన్నారు. ఎవరు ఏ హోదాలో ఉన్న స్నేహితుల్లో మాత్రం




ఎలాంటి తారతమ్యాలు ఉండవని పేర్కొన్నారు. ఇదే స్నేహం యొక్క గొప్పతనమని అన్నారు. నాకు నా స్నేహితుల మద్దతు తోనే నేను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్ హై స్కూల్ 1984-85 బ్యాచ్ సోదరులు ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి స్నేహితులకు చేయూత నివ్వడం గర్వించదగ్గ విషయమని అన్నారు. జిల్లా పరిషత్ పాఠశాల ఎంతోమంది మేధావులను మందమర్రి పట్టణంలో అనేక ప్రైవేట్ పాఠశాలల వ్యవస్థాపకులను రాజకీయ నాయకులను కళాకారులను తయారు చేసిందని గుర్తు చేశారు. సేవా భావంతో నడిపిస్తున్న ఈ ఫ్రెండ్స్ 1984-85 బ్యాచ్ వెల్ఫేర్ సొసైటీని పటిష్టం చేసేందుకు తన వంతుగా పూర్తి సహాయాన్ని అందిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్థికంగా వెనుకబడిన తోటి స్నేహితుడు కేవిఎల్ఆర్ కృష్ణకు సొసైటీ ఆధ్వర్యంలో 20000 వేల చెక్కును ఓదెలు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి రావడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, బంధువుల కంటే కొన్ని సమయాలలో స్నేహితులు ఆదుకుంటారని, జీవితం ఉన్నంత వరకు స్నేహాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకుడు కాంపల్లి సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

